విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, సెప్టెంబర్ 2024

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- పట్టపగలే ట్రాక్టర్లలో ఇసుక తరలింపు
- నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు
- నామమాత్రపు తనిఖీల్లో అధికారులు

విశాలాంధ్ర -రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలంలోని భూపసముద్రం, జుంజురంపల్లి తదితర మండలంలోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొన సాగుతోంది. సంబంధిత అధికారులు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానాన్ని కొందరు నీరుగారిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రిచ్‌లలో ఇసుక అందుబాటులో లేకపోవడంతో అక్రమార్కులు అదును చూసి, ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరిహద్దు ప్రాంతాలకు వ్యాపారులు ఇసుకను మండలంలోని పలు గ్రామాలతో పాటు, సరిహద్దు ప్రాంతాలకు తర లిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. గుట్టు చప్పుడు కాకుం డా నెంబరు ప్లేటు లేని వాహ నాల్లో ఇసుకను తరలిస్తు ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మండల సరిహద్దు ప్రాంతాలకు దాటు కుని రోజుకు పదుల సంఖ్యలో ఇసుక వాహనాలు వెళ్తున్నాయి అని ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. ఇసు కను తరలిస్తున్న వాహ నాలకు నంబర్ ప్లేట్ లేకుండా ఇసుక తర లిస్తు వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను కట్టడి చేసే నాథుడే లేదని, పలు గ్రామాల ప్రజలు వాపో తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామ మాత్రపు జరిమానాలు విధిస్తూ వది లేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగు తున్నా పోలీసు, రెవెన్యూశాఖ అధి కారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక సమస్యను పరిష్కరించాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర గుత్తి /గుంతకల్లు : ఇసుక సమస్యను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ కోరారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో డీఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు, భవన నిర్మాణ కార్మికులకు ఇబ్బందులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రకటించి ందన్నారు. ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల ద్వారా ఇసుకను ఉచితంగా తీసుకెళ్లండి అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారని వివరించారు. ట్రాక్టర్లు డ్రైవర్లు సంతోషంతో ఇసుక తర లించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, పోలీసు అధికారులు ఎక్కడ ట్రాక్టర్లతో ఇసుక కనిపిస్తే ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్‌లో పెట్టి కేసులు పెడుతున్నారన్నారు. ట్రాక్టర్ల ద్వారా డ్రైవర్లకు ఇసుకను తరలించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, చెరువు నాగన్న, సురేంద్ర, కృష్ణమూర్తి, అనిల్, ఓబులేసు, రామచంద్ర, నాగేంద్ర, వంకాయలు మస్తాన్ పాల్గొన్నారు.

వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వ్యవసాయంలో రైతుకు శ్రమ తగ్గించేందుకు సాంకేతికతను అందించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో ఆమె పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ముట్టాల రైతుకు సంబంధించిన కంది పొలంలో డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారి చేసే విధానాన్ని ఆమె ప్రారంభించారు. డ్రోన్ ద్వారా మందు ఎలా పిచికారి చేస్తుందన్నది సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు సబ్సిడీపై అందిస్తున్నట్టు వెల్లడిం చారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆ రెండు రోజుల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులంతా పొలం బాట పట్టాలన్నారు.

క్రీడలతోనే నైపుణ్యం - ఎమ్మెల్యే సురేంద్రబాబు

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం టౌన్: విద్యార్థులు క్రీడలతోనే నైపుణ్యం

చాటుకోగలరని, క్రీడాకారులను ప్రోత్సహిస్తే రాష్ట్ర దేశానికి మంచి పేరు తెస్తారని కళ్యాణదుర్గం శాసనసభ సభ్యులుఆమిలినేని సురేంద్ర బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని కారణం చికప్ప క్రీడా మైదానంలో ఆ పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు గ్రీన్ కో సంస్థ ద్వారా నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు గ్రీన్ కో స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు వస్తే క్రీడలలో పేద విద్యార్థులు మరింత మెరుగైన పనితనం చూపి ముందుకెళ్తారన్నారు.

తహశీల్దార్ రజాక్ వలికి సత్కారం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు పెయింటర్ బాష ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలవేసి తాహసిల్దార్ రజాక్ వలికి ఘనంగా సత్కారం చేశారు. కార్యక్రమంలో దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు కతాలప్ప, దూదేకుల సేవా సంఘం సెక్రటరి కడియాల పెద్ద హాజి ట్రెజరర్ డికె హుసెన్, సిలార్, బాబయ్య పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర- తాడిపత్రి: స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం మండల విద్యాశాఖా ధికారులు నాగరాజు, రామ గోవిందరెడ్డి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపివేసిన వారు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు, ప్రవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు బాబయ్య సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన డీసీవో

విశాలాంధ్ర-ఉరవకొండ: బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయకర్త మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను శానిటేషన్ వర్క్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతోనూ ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పాఠశాల సిబ్బందికి శానిటేషన్‌పై సూచనలు సలహాలు తెలిపారు. విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పైన ఎంతైనా ఉందని తెలిపారు.

స్మశానవాటికకు స్థలం కేటాయించండి : సీపీఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు: స్మశానవాటికకు స్థలం కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ కోరారు. మండలంలోని పాపంపల్లి గ్రామంలో ఏళ్ల నుంచి స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గ్రామానికి చెందిన ఎవరైనా మృతి చెందితే వారి సొంత స్థలంలోనే ఖననం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతను సీపీఐ నాయకులు ప్రతి పత్రం అందజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో పర్యటించిన ఎమ్మెల్యేను కోరారు. గత నాలుగేళ్ల నుంచి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని పోరాడుతున్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత వైసీపీ హయాంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా పాపం పల్లి గ్రామస్తుల మొర ఆలకించి వెంటనే గ్రామానికి సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని స్మశాన వాటికగా హద్దులు చూపాలన్నారు. గతంలో ఉన్న కొద్దిపాటి స్థలంలో కొంతమంది నాయకులు కబ్జాకు పాల్పడడంతో నేడు సమస్య తీవ్రంగా మారిందన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ, రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, గోపాల్ నాయక్, తులసినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రజకున్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-తాడిపత్రి: బట్టలు ఖాళీ నష్టపోయిన రజకున్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని టౌన్ సుంకులమ్మ పాలెం వద్ద వున్న సిఎస్ఐ చర్చి ముందర చాకలి శ్రీనివాసులు ఇంటి బయటపెట్టుకున్న బట్టల మూటలని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ వృత్తిదారుల సమైక్య సంఘం కార్యదర్శి సాలవేముల సూరి అధ్యక్షుడు శ్రీరాములు ఇంటి దగ్గర చేరుకొని వారిని ఓదార్చి వెంటనే కాలిపోయిన బట్టలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ఇన్చార్జి సీఐ శివ గంగాధర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనను రజకులను అడిగి తెలుసుకొని దీనిపై విచారించి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు, రజక కులస్తులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై బుకీలను అరెస్టు చేసిన సంఘటనపై రాప్తాడు సబ్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్, రాప్తాడు సీఐ శ్రీహర్ష, ఇటుకలపల్లి ఎస్సై విజయ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన 12 మంది, హర్యానా రాష్ట్రానికి చెందిన 7 మందిని పట్టుకుని వీరి నుంచి రూ.8.60 లక్షల నగదు, 19 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం స్వాధీనం చేసుకున్నామన్నారు. అనిల్, వెంకటేష్, దేవదానం పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో లాభాలపై అవగాహన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: నియోజకవర్గ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఎలా సాధించాలనే దానిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పొలం పిలుస్తుంది జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు రాజుని చేయాలని దివంగత ముఖ్యమంత్రి తారక రామారావు ముఖ్య ధ్యేయమని, దాని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడన్నారు.తెదేపా సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కంబదూర్ ఎర్రి స్వామి, హనుమంత రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఆర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ఉరవకొండలో సందడిగా ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తవడంతో ఉరవకొండ పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్‌ను ఇంటింటికీ అందజేశారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని, వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా వంద రోజుల పాలనపై కేక్ కట్ చేశారు. మూడో సచివాలయం పరిధి అంబేద్కర్ నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయులు, టిడిపి నాయకులు వరప్రసాద్, రామకృష్ణ, కుల్లాయి, రవి వర్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ బాష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల ఖాదర్, అధ్యాపకులు ప్రసాద్, ఒకేషనల్ అధ్యాపకులు ప్రసాద్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లులో అవగాహన

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్లులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం ఉదయం 11 గంటలకు కళాశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కళాశాల ప్రిన్సిపాల్ ఇ.ఆంజనేయులు మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను ఇంటి వద్ద చదివించాలన్నారు. కళాశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

పేద ప్రజల అందుబాటులో వైద్య శిబిరాలు నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: యువత తమ లక్ష్యాల వైపు పయనించడంతో పాటు సేవా మార్గంలో వెళ్లడం అభినందనీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 5వ రోడ్డు హేమంతు, జయప్రకాశ్, నారాయణ, శ్రీనివాస్ గౌడ్, చలపతి, చరణ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అక్షర్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 4, 5 రోడ్డులో ఉన్న చాలామంది పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆపరేషన్లు నిర్వహించేలా చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరై, శిబిరాన్ని ఏర్పాటు చేసిన యువకుల్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి చికిత్సలు, కంటి ఆపరేషన్ చేయించుకున్న కంటి అద్దాలు కూడా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు గంగారామ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, దత్తాత్రేయ స్వామి, ఆలయ ధర్మకర్త టీడీపీ నాయకుడు రాయల్ మధు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, మల్లెల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన ఘనుడు జగన్

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నల్ల చట్టాలు తెచ్చి రైతులను నట్టేట ముంచిన ఘనుడు అని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ విమర్శించారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కర్లపత్రాల పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు నిద్ర లేకుండా చేస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేశారని చెప్పారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, ప్రత్యేక అధికారి తిప్పే స్వామి, తహసిల్దార్ మునివేలు, ఎంపీడీవో షకిలా బేగం, ఈఓపిఆర్డి దాస్, మాజీ జెడ్పిటిసిలు కుమ్మరి మల్లికార్జున, వాణి జగన్నాథ్ రెడ్డి, నాయకులు ముల్లంగి నారాయణస్వామి, ఎర్రగుంట్ల వెంకటేశులు, సోమనాథ్ గౌడ్, పయ్యావుల నాగరాజు పయ్యావుల అనిల్, మహేంద్ర, ధనంజయ పాల్గొన్నారు.

అనర్హులను తొలగించి, అర్హులందరికి పించన్‌లు

విశాలాంధ్ర-ఆత్మకూరు: వైసీపీ హయాంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా అనర్హులకు పెద్ద ఎత్తున ఇచ్చారని, అలాంటి వాటిని ఏరివేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండలంలోని గ్రామాలలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం రూ.2.60 కోట్లు మంజూరు కాగా వాటికి సంబంధించిన పనులను ఆమె ప్రారంభించారు. ముట్టాల గ్రామంలో 30లక్షలతో, పాపంపల్లి గ్రామంలో 20లక్షలతో, ఆత్మకూరు పంచాయతీలో 96లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గొరిదిండ్ల గ్రామంలో గ్రీన్ కో ఎనర్జి కంపెనీ వారి సహకారంతో 10లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధజల త్రాగునీటి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సందీప్ 20లీటర్ల వాటర్ క్యాన్లను గ్రామస్థులకు పంపిణీ చేశారు. పరిటాల సునీత మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపుపై లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు.

IN THE COURT OF THE HON'BLE XVII ADDL.
SR.CIVIL JUDGE CITY
CIVIL COURT AT HYDERABAD.

O.S.NO. 637 of 2019

BETWEEN:-
Mohd. Mastana plaintiff.
and
Mohd. Ismail and others. ..Defendants

TO
M.A. SALAM, S/o M.D. Ibrahim aged about 63 yrs.occ; business/ reta lecturer r/o flat no.403, Anandanilayam, near Neelam Sanjeeva reddy Banglow, Ananthapur, AP. (Defendant no, 3)

Please take notice that the above named plaintiff filed the above mentioned suit against you and two others for the recovery of the amount before the above said Hon'ble court and the same is posted to 23-10-2024 for your appearance, as such be present on 23-10-2024 at 10.30 A.M before the above said Hon'ble court, failing which the matter shall be decided in your absence as per law.

// BY ORDER OF THE COURT//
M. VEERESHAM, Advocate,
19-1-658, Doodhbowli,Hyd.

అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: హనకనహాల్ గ్రామంలో రథానికి అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంగళవారం కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు, హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్న రథానికి అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు, హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్న రథానికి అగ్ని ప్రమాదం జరగడం, ఎవరో కావాలని మధ్య రాత్రిలో నిప్పు పెట్టారని సమాచారం రావడంతో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైందని, ఎండోమెంట్ అధికారి సమాచారం తెలుసుకొని ఘటనా స్థలానికి రావడం జరిగిందన్నారు. రథానికి ముందు భాగం కాలిందన్నారు. ఎండోమెంట్ పరిధిలో ఒక ఆలయం ఉంటే, మరొక ఆలయం ప్రైవేట్ మేనేజ్మెంట్ పరిధిలో ఉందన్నారు. గ్రామంలో తప్పుగా ప్రవర్తించే వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక ఆలయాల వద్ద జనసందడి ఉండే ప్రదేశాలలో, దేవాలయాల ముఖ్యమైన, ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో సుస్మిత, డిఎస్పి, తహసిల్దార్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన ఘనత టీడీపీకే దక్కుతుంది

విశాలాంధ్ర - గుత్తి : ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత టీడీపీకే దక్కుతుందని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ అన్నారు. పట్టణం ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం గుత్తి టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా, తహసిల్దార్ ఓబులేసు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ జనసేన సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ హాజరయ్యారు. ముందుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టీడీపీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువగా ఉండి ప్రజా పాలనకు వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

క్రికెట్ బెట్టింగుపై అనంత పోలీసుల ఉక్కుపాదం

విశాలాంధ్ర-అనంతపురం: క్రికెట్ బెట్టింగుపై అనంతపురం పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందం మరియు ఇటుకలపల్లి సర్కిల్ పోలీసులు సంయుక్తంగా పట్టుకుని క్రికెట్ బెట్టింగు వ్యవహారం గుట్టురట్టు చేశారు. క్రికెట్ బెట్టింగు నిర్వహిస్తున్న కర్ణాటక రాష్ట్రము నకు చెందిన 12 మంది హర్యానా రాష్ట్రమునకు చెందిన 07 మంది మొత్తం పంతొమ్మిది మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. జిల్లాలో దులీప్ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు ఆర్‌డిటి స్టేడియం నందు జరుగుతున్నందున క్రికెట్ బెట్టింగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. పక్కాగా వచ్చిన సమాచారంతో ఈ బృందంతో పాటు జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందం సంయుక్తంగా స్థానిక ఆర్ డిటి స్టేడియం ఎదురుగా పాలవీరనాగమ్మ గుడి ముఖ ద్వారము వద్ద టెస్ట్ మ్యాచ్‌లపైన బెట్టింగు నిర్వహిస్తున్న కర్ణాటకు చెందిన 12 మంది, హర్యానా రాష్ట్రమునకు చెందిన 07 మంది మొత్తం 19 మందిని అరెస్టు చేశారు. క్రికెట్ బుకీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఈ పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, సెప్టెంబర్ 2024

గ్రామ పంచాయతీని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడిబండ: చంద్రబాబుకు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు లాంటివని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు పరచడం జరుగుతుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. మండలంలోని ముత్తుకూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొన్నారు. తొలుత ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ్, పరిపాలన అధికారి నారాయణప్ప, వ్యవసాయ అధికారి వీరనరేష్, డిప్యూటీ తహశీల్దారు రాంభూపాల్ రెడ్డి, ఈఓఆర్డి నాగరాజు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, పంచాయతీ కార్యదర్శి అమరేష్, వక్కలిగ సాధికార అధ్యక్షుడు పాండురంగప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కొంకల్లు క్రిష్ణమూర్తి,దుర్గేష్,కెఎన్ పల్లి సురేష్,జనసేన నాయకులు ఆనంద్ క్రిష్ణ, మంజునాథ్, మైనార్టీ నాయకుడు షబ్బీర్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు లక్షీనరసప్ప, తిమ్మాలాపురం భీమరాజు,మాజీ ఎంపిటిసిలు క్రిష్టప్ప,రాజేంద్ర, భోజరాజు, నజీర్, బసవరాజు, బూదిపల్లి జయరామప్ప పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని మెగా మైండ్ కోచింగ్ సెంటర్ నందు ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ జనరల్ బాడీని మంగళవారం ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, పాతబడిన ప్రభుత్వ హాస్టలను నూతన భవనాలు నిర్మించాలని కోరారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ అవి అమలుపరచడంలో జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యను కాషాయీకరణ చేసే దాన ప్రయత్నం జరుగుతోందన్నారు. అనంతరం హిందూపురం నియోజక వర్గ నూతన కౌన్సిల్ను ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా దేవరాజ్, ఉపాధ్యక్షులుగా మహేష్, అమీన్, నూర్, వసంత్, ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి, సహాయ కార్యదర్శిలుగా గోపి, అశోక్ , వెంకటేష్, జాయిద్, కోశాధికారిగా పవన్ 21 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ప్రకటించారు.

జిల్లా రైతు సంఘం నిర్మాణ సమావేశాన్ని

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా రైతు సంఘం నిర్మాణ సమావేశం జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య కోరారు. జిల్లా రైతు సంఘం నిర్మాణ సమావేశం జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య మంగళవారం ఆయన ఒక ప్రకట విడుదల చేస్తూ ఈ నెల 27వ తేదీ శుక్రవారం 11 గంటలకు పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు సత్యసాయి జిల్లా రైతు సంఘం నిర్మాణ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, జిల్లా పార్టీ కార్యదర్శి వేమయ్య యాదవ్లు హాజరవుతున్నారన్నారు. రైతు సంఘం నాయకులు ఆయా మండలాల నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన కార్యకర్తలకు నాయకులకు భోజనం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రైతు సంఘం నాయకులు రైతులను అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు.

దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి: భర్త మీద భార్య, మరో వ్యక్తి కలిసి దాడి చేసిన కేసులో ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్టు సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. వేమారెడ్డి కూడలిలో సాయి మెడికల్ షాపును నిర్వహిస్తున్న పద్మజ ఆమె భర్త మధు సూధన్ల మధ్య చాలా కాలంగా మన స్పర్థలు ఉన్నాయని, వాణి స్ట్రీట్లో ఆమెతో సన్నిహిత సంబంధము ఉందని అనుమానిస్తున్న ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్ ఖాలేష మస్తాన్ వలి కలసి వెళ్ళేటప్పుడు తాను ప్రశ్నించిన విషయములో ఇరువురు కలసి తనపై దాడి చేసి గాయపరచడము జరిగిందన్నారు. మధు సూదన్ ఇచ్చిన పిర్యాదు మేరకు గతంలో కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసు విచారణలో తగిన సాక్ష్యాధారములు, వైద్యులు ఇచ్చిన రిపోర్ట్ పరిశీలించిన పిమ్మట నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

మౌలిక వసతులను అందించడం ప్రధాన ఉద్దేశం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ తాజాగా ప్రత్యేక జాకెట్స్, గ్లౌజెస్ అందించారు. హరీష్ మాట్లాడుతూ,కార్మికుల ఆరోగ్యం అనేది ప్రాధాన్యతతో కూడుకున్న విషయం అని, అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులను అందించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ కార్మికుల పనికి ప్రాధాన్యం ఇవ్వడం, వారి శ్రేయస్సుకు కట్టుబడి ఉండడం తమ లక్ష్యమని తెలిపారు. మంత్రి కార్యదర్శి సోమ రమేష్, కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, జింక చంద్ర, సాకే ఓబ్లేస్, తదితరులు పాల్గొన్నారు.

జూడో టోర్నమెంట్లో సత్తా చాటిన ఆదిత్య స్కూల్

విశాలాంధ్ర- ధర్మవరం: ఇటీవల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఎస్జిఎఫ్ స్కూల్ గేమ్ స్టేట్ జూడో టోర్నమెంట్లో ధర్మవరం పట్టణానికి చెందిన ఆదిత్య స్కూల్ ఆరవ తరగతి చదువుతున్న ఎ.అక్షయని మైనస్ 23 కేజీల విభాగంలో స్టేట్ మెడల్ సాధించడం జరిగిందని స్కూల్ కరెస్పాండెంట్ జనార్దన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల రెండవ 3న గుజరాత్ లో జరిగే ఎస్జీఎఫ్ నేషనల్ జూడో ఛాంపియన్షిప్లో పాల్గొం టారని తెలిపారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా రంగాన్ని కూడా ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతోందని, అందుకే జూడో టోర్నమెంట్లో స్టేట్ మెడల్ సాధించి నేషనల్ స్థాయికి రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఏపీ తరఫున అక్షయ ని ఎంపిక కావడం పట్ల కరెస్పాండెంట్ జనార్దన్ తో పాటు జూడో కోచ్ ఇనాయత్ బాష, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించండి

విశాలాంధ్ర - అగళి : ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. మండలంలోని అగలి ఇరిగేపల్లి గ్రామ రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ ఆశక్తి చూపాలని రసాయనక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలంబించాలని తద్వారా మంచి పంటలు పండుతాయని తెలిపారు. రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించి నాణ్యమైన పంటను పొందటానికి ఈ సేంద్రియ విధానం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంకి మండల జడ్పిటిసి ఉమేష్, సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఉపసర్పంచ్ మంజునాథ్, తదితర ప్రజాప్రతినిధులు, ఇరిగేపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, లింగరాజు, వైస్ ఎంపీపీ హేమంత రాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, జడ్పీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పత్రికా విలేఖరి కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో అరుణ ప్రభ దినపత్రికలో విలేఖరిగా పనిచేస్తున్న ఖాదర్ బాష ఇటీవల అనారోగ్య కారణంగా ఆపరేషన్ చేయించుకొని ఇంటికే పరిమితం అవ్వడంతో, ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే, కుటుంబ సంక్షేమం, వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసికెళ్ళి తమ తోటి పాత్రికేయుని అనారోగ్య పరిస్థితి, కుటుంబ పోషణ భారం తదితర వివరాలు తెలియజేయడం జరిగింది. అందుకు స్పందించిన మంత్రివర్యులు తప్పకుండా సాయం అందిస్తామని కొన్ని రోజుల కిందట హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆ పాత్రికేయ కుటుంబానికి రెండు నెలల నిత్యావసర సరుకులు ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు జానపాటి మోహన్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ కార్యాలయ ఇంచార్జి హరీష్, బీజేపీ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎంశేఖర్, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి మాట్లాడుతూ విలేఖరి ఖాదర్ బాషా కుటుంబానికి మేం అందిస్తున్న ఈ చేయూతను బాధ్యతగా భావిస్తున్నామని, ధర్మవరం పట్టణంలోని విలేఖరులకు తాము ఎప్పుడూ అండగా వుంటామని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని తెలిపారు. తమ కుటుంబానికి సహాయం అందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ పార్టీ నాయకులకు, ధర్మవరం ప్రెస్ క్లబ్ కమిటీ కి ఖాదర్ బాషా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దౌర్జన్యకర సంస్కృతికి ధర్మవరంలో బీజం వేస్తున్నారు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రశాంతతకు పేరొందిన ధర్మవరంలో దౌర్జన్యకర సంస్కృతికి బీజం వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ సాయంత్రం జరిగిన సంఘటనపై పలు విషయాలను తెలిపారు. మూడు నెలల్లో మంత్రి సత్య కుమార్ అనుచరులు కూటమి పార్టీల నాయకులు దండాలు, దౌర్జన్యాలను త్వరలో బయటపెడతానని వారు తెలిపారు. తాను వైసీపీ శ్రేణులను పరామర్శిం చేందుకు తాను ఐదుగురితో కలిసి సబ్ జైలు వద్దకు వెళ్లాలని, ఆ సమయంలో మంత్రి అనుచరులు తన డ్రైవర్ రామాంజిపై దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని తెలిపారు. సబ్ జైలు వద్దనే పోలీసులు ఉన్నా కూడా వీరంగం చేయడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. దివ్యాంగుడు అనారోగ్యంతో ఉన్న అమర్నాథ్ రెడ్డి ని విజయ్ని దారుణంగా కొట్టడం జరిగిందని తెలిపారు. న్యూస్ కవరేజ్కు వెళుతున్న రమేష్పై పోలీస్ లాఠీలతో కొట్టడం పద్ధతేనా అని ప్రశ్నించారు. ధర్మవరంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మంత్రి సత్య కుమార్ తగిన గుణపాఠం చెబుతున్నారని తెలిపారు. తాను అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ఆర్సిపి కార్యకర్తలను అదుపులో ఉంచడం జరిగిందని, మరి ఇప్పుడు అదే తప్పని తేలిందని కేతిరెడ్డి స్పష్టం చేశారు. కూటమినేతలకు అతి త్వరలో తగిన సమయంలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఇకనుంచి ధర్మ వరంలో దౌర్జన్య కాండను సహించేది లేదని తెలిపారు.

ఘనంగా ఉబ్బదేవర కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రజకులు టిడిపి రజక సాధికార సమితి హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ మాలవంతం నారాయణస్వామి ఆధ్వర్యంలో ఉబ్బదేవర కార్యక్రమాన్ని బాబా గుడి సర్కిల్లోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి సాయిబాబా గుడి వెనక ఉన్న గంగమ్మ గుడి వరకు డప్పు వాయిద్యాలతో, బాణం కుండాలతో ఊరేగింపుగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం మాల్యవంతం నారాయణస్వామి మాట్లాడుతూ పుబ్బకార్తిని పురస్కరించుకొని రజకులకు అనాదిగా, సంప్రదాయ బద్దంగా ఏటేటా నిర్వహించుకునే గొప్ప కార్యక్రమం ఉబ్బదేవర కార్యక్రమం అని తెలిపారు. ఉబ్బదేవర కార్యక్రమం ద్వారా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వల్ల సకాలంలో వర్షాలు పడి చెరువులు, కుంటలు జలకలతో ఉంటూ పాడి, పంటలతో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని రజకులు గంగమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మస్తానప్ప, సూర్య స్కూల్ నరేంద్ర, మాల్యవంతం వెంకటేశు, గొడ్డుమర్రి రాజు, సాకే రమేష్, సురేష్, అక్కులప్ప, భాస్కర, కొత్తకోట రామంజి తుంపర్తి వెంకటేశు, దుర్గా నగర్ రమేష్, రాధాకృష్ణ, రాజు, నాగశేషు, శంకర, శ్రీనివాసులు, గురు ప్రసాద్, శివ, ఆనంద్, పెద్దన్న, సప్లయర్స్ రాజు పాండుర్తి సీన రాప్తాడు రాజు, ఆరువేటి నాగరాజు, గంగయ్య, ఆటో రామంజి, భగాది, ఇందుకూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులుకు సైకిల్, యూనిఫామ్ పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: మండలం మల్లాపల్లి గ్రామపంచాయతీ మల్లాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం టీడీపీ నాయకులు ఉచితంగా సైకిల్, యూనిఫారాలను అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మల్లాపల్లి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హాజరయ్యారు. గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీకి మైనార్టీ నేత మహమ్మద్, పెయ్యాల వెంకటరెడ్డి, రిటైర్డ్ టీచర్ నారాయణస్వామి, గుడిసె నరేష్ యాదవ్ లు సొంత డబ్బుతో సమకూర్చిన 22 సైకిల్లతో పాటు అదేవిధంగాదేవా శేషు, దేవానరేష్, దేవా నరేంద్ర వారి సహకారంతో 140 మందికి స్కూల్ యూనిఫారాలను మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, మడకశిర రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుబ్బయ్య హాజరు కావడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్, ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్జన దశ లో జాతీయ సేవా పథకం, ప్రతి విద్యార్థి జీవితాన్ని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుంది అని అన్నారు.విద్యార్థుల్లో సేవా గుణాన్ని ప్రోది చేస్తుంది అని, సమాజంలో ఐకృతను ఏర్పర్చి, మనదేశ సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, దేశ గొప్పతనం, ఒక గౌరవప్రదమైన పౌరుడుగా మనల్ని తీర్చి దిద్దుతుంది అని తెలిపారు. మానవ సేవయే మాధవ సేవగా దిశగా మనం అందరం పనిచేయాలని, పెద్దవాళ్లను, తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా.త్రివేణి, డాక్టర్ బి.గోపాల్ నాయక్, డాక్టర్ ఎస్.షమీవుల్లా, డా.ఎస్.చిట్టెమ్మ, ఎ.కిరణ్ కుమార్, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, ఎం.పుష్పావతి, ఎం.సరస్వతి, బి.ఆనంద్, వి.హైమవతి, వై.తాహిర్ అలీ, వెంకట లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

యువత జీవితాల్లో మార్పు తీసుకొస్తాం

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చదువుకున్న నిరుద్యోగుల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలోని ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ఉన్నత చదువులు చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పించక పోవడంతో ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వీధిన పడ్డారన్నారు. మరి కొంత మంది బ్రతుకు తెరువు కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డా.స్మితతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సేవాగుణం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: చదువు విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత సేవా గుణమును అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జాతీయ సేవ పథకం దినోత్సవం వేడుకలను అధ్యాపకులు, విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ చదువు, విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ జాతీయ సేవా పథకాన్ని ఎన్ఎస్ఎస్ అని పిలుస్తారు అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి. కుళ్లాయి రెడ్డి, అధ్యాపక, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయానికి గండి కొడితే సహించేది లేదు

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ, పంచాయతీల ఆదాయానికి గండి కొడుతూ అక్రమ లేఔట్లో వేసి అమాయక ప్రజలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోనేది లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనధికార లేఔట్లను క్రమబద్ధీకరణకు రియల్ వ్యాపారులు ముందుకు వస్తే తనవంతుగా సహకరిస్తానని స్పష్టం చేశారు. ప్లాట్లు కొనుగోలుదారులు అప్రూవల్ ఉన్న లేఔట్లోనే ప్లాట్లు కొనుగోలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండక పోవడంతో పాటు మున్సిపాలిటీ ఆదాయానికి దోహద పడిన వారతారని అన్నారన్నారు.

ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు నందున్న శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని, స్వచ్ఛత హీసేవ పక్షోత్సవాలలో భాగంగా స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ డైరెక్టర్ బి.భాస్కర్ రెడ్డి, కళాశాల ఆవరణం నందు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు ప్రక్రియను విద్యార్థులతో కలిసి చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ పిఓ హర్షవర్ధన్, ఏఓ రమేష్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలన

విశాలాంధ-రొళ్ల: మండలంలోని అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ఎన్ శ్రీధర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ డైరీలు, విద్యార్థుల వర్క్ బుక్ లు వారి సామర్థ్యాలను పరిశీలించారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు స్వర్ణాంధ్ర 2047 గురించి విద్యార్థులకు వ్యాస రచన వకృత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రతి ఒక్క విద్యార్థి అందులో పాల్గొనేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.

కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఐ శ్యామరావు ఎస్ఐ నరసింహుడు ఆధ్వర్యంలో పి.కొట్టాల సమీపంలోని మద్దిలేరు వాగు వద్ద కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై, పట్నం పోలీసులు దాడులు నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారి నుండి రూ.15,830 నగదు, రెండు కోళ్ళు, 6 కత్తులు స్వాధీనం చేసుకొని జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్యామరావు, పట్టణ ఎస్సై నరసింహుడు తెలిపారు.

చంద్రబాబుతోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: ముస్లిం మైనార్టీల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని జామియా మసీద్ మత పెద్దలు తెలిపారు. మంగళవారం జామియా మసీదులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలోనే మసీదులకు, షాదీ కానాలకు నిధులు మంజూరయ్యాయని, వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలపై దాడులు జరిగాయని తెలిపారు. జామియా మసీద్ ముతవల్లి సయ్యద్ బాష, నాయకులు సాదక్ వలి, స్టూడియో ఫక్రు ద్దీన్, మహబూబ్ బాష, షామీర్ బాష, ఉస్మాన్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

పంట సాగు వివరాలు నమోదు చేయండి

విశాలాంధ్ర - అగళి : ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసిన రైతులు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ఏ రైతు నష్టపోకుండా చూడాలని జడ్పిటిసి ఉమేష్ అధికారులకు సూచించారు. స్థానిక గ్రామ సచివాలయంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వారి వారి పొలాల్లో సాగు చేసిన పంట వివరాలను, రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. ఏఓ శేఖర్ నాయక్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంట నమోదు దాదాపు పూర్తి అయిందన్నారు. జెడ్పిటిసి ఉమేష్, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం ఘటనపై విచారణ జరపండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ధర్మవరం లాంటి సున్నితమైన ప్రాంతంలో ఫ్యాక్షన్ పోకడలు తలెత్తేలా సోమవారం గొడవలు చోటు చేసుకోవడం బాధాకర మని, ఈ ఘటనకు సంబంధించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీ రత్నంను కోరినట్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రత్నను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఫ్యాక్షన్ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్షన్ పోకడలు తలెత్తేలా ఘటన చోటు చేసుకోవడంపై నిష్పక్ష పాతంగా విచారణ జరిపించాలన్నారు.

లడ్డు కల్తీపై ర్యాలీ

విశాలాంధ్ర - హిందూపురం : తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేశారన్న దానిపై మంగళవారం పట్టణంలోని హిందూ సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో, శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి, దోష ప్రాయశ్చిత్తంగా 108 టెంకాయలు కొట్టి, పార్టీలకతీతంగానిరసన ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి శాంతి నిరసన తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లులాంటివి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మంచి పరిపాలన దక్షకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని నియోజక వర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కొనియాడారు. పరిపాలన అనుభవంలేని వ్యక్తి సీఎం అయితే ఈ రాష్ట్రం సర్వనాశనమే అని అందుకు గత ఐదేళ్ల పాలనే ఇందుకు నిదర్శనం అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వాన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్త చెరువు మండలం మీర్జాపురం పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా ముఖ్యమంత్రి పాలన చేపట్టారన్నారు. రాష్ట్రంలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా స్వయంగా వరద బాధితులకు అండగా నిలబడి ఒక తండ్రిలా ప్రజల్ని కాపాడారని గుర్తు చేశారు. గత వైసీపీ పాలనలో రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. అనంతరం మీర్జాపురం ఎస్సీ కాలనీ నుండి ఎస్టీ కాలనీ వరకు రూ.13 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశాను. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ ఓలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, పిఎస్ వెంగప్ప, కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, ఎరువుల అంగిడి నాయుడు, శ్రీనాథ్, చికెన్ సెంటర్ వెంకటేష్, కిరణ్, యస్ వంశీ కిషోర్, బోయ రాజు, సర్పంచు రమణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్ , తాహసిల్దార్ నీలకంఠారెడ్డి, ఎంపీడీవో భారం సాహెబ్, వ్యవసాయ అధికారి నటరాజు, ఏపీఓ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని మునిమడుగు, గుటూరు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖలైన పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, ప్రకృతి వ్యవసాయం, ఎపి ఎంఐపి శాఖల అధికారులు పాల్గొని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి కె.సి.చందన మాట్లాడుతూ వేరుశనగ పంటలో విత్తన శుద్ధి, అంతర పంట, కంచె పంట ,ఆకర్షక పంట, కలుపు మందుల ఆవశ్యకత, మరియు రైతు సేవ కేంద్రంలోని ఎరువుల లభ్యత, నానో యూరియా మరియు నానో డిఏపీ వాడకం గురించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లు సబ్సిడీ గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన వన్యప్రాణులను, మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఒకే పంట కాకుండా పలురకాల పంటలు వేయడం వలన పురుగు ఉధృతి తగ్గి అధిక దిగుబడి వస్తాయన్నారు. కార్యక్రమంలో గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్య నారాయణ, ముని మడుగు మాజీ ఎంపిపి జిసి.వెంకట్రాముడు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది భానుశ్రీ, లోకేష్, అనూష, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో పలు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - గోరంట్ల : రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజుల్లో పలు సంక్షేమ పథకాలు అమలు చేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ వెల్లడించారు. మండల పరిధిలోని యర్రయ్యగారి పల్లిలో పర్యటించి ఎన్డీఏ ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రూ.1.14 కోట్ల నిధులతో బీటీ రోడ్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఎర్రయ్యగారిపల్లిలో ఎంపీపీ స్కూల్ బిల్డింగ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికై రూ.14 లక్షల నిధులతో భూమి పూజ చేశారు. యర్రయ్యగారిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.8 లక్షల నిధులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మండల విద్యాధికారి గోపాల్ ఏపీవో వరప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, బయప రెడ్డి, పచ్చ అశోక్, నరేంద్ర రాయల్, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తంరెడ్డి, నిడిమామిడి, కన్నారెడ్డి, అజ్మతుల్లా, కిషోర్ రాయల్, బ్రహ్మా, లక్ష్మి నరసు, శ్రీనివాసులు, నాగరాజు, మల్లా పల్లి మొహమ్మద్, వెంకట రెడ్డి,నరేష్ యాదవ్, రాజారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 25, సెప్టెంబర్ 2024

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- పట్టపగలే ట్రాక్టర్లలో ఇసుక తరలింపు
- నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు
- నామమాత్రపు తనిఖీల్లో అధికారులు

విశాలాంధ్ర -రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలంలోని భూపసముద్రం, జుంజురంపల్లి తదితర మండలంలోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొన సాగుతోంది. సంబంధిత అధికారులు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానాన్ని కొందరు నీరుగారిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రిచ్‌లలో ఇసుక అందుబాటులో లేకపోవడంతో అక్రమా ర్కులు అదును చూసి, ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికా రులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహ రిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరి హద్దు ప్రాంతాలకు వ్యాపారులు ఇసుకను మండలంలోని పలు గ్రామాలతో పాటు, సరిహద్దు ప్రాంతాలకు తర లిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. గుట్టు చప్పుడు కాకుం డా నెంబరు ప్లేటు లేని వాహ నాల్లో ఇసుకను తరలిస్తు ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మండల సరి హద్దు ప్రాంతా లకు దాటు కుని రోజుకు పదుల సంఖ్యలో ఇసుక వాహనాలు వెళ్తున్నాయి అని ఆరో పణలు వెలువెత్తు తున్నాయి. ఇసు కను తరలిస్తున్న వాహ నాలకు నంబర్ ప్లేట్ లేకుండా ఇసుక తర లిస్తు వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పు డు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను కట్టడి చేసే నాథుడే లేడని, పలు గ్రామాల ప్రజలు వాపో తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామ మాత్రపు జరిమానాలు విధిస్తూ వది లేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగు తున్నా పోలీసు, రెవెన్యూశాఖ అధి కారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాల్వ శ్రీని వాసులను ఎన్సీసీ క్యాడేట్లు ముఖ్య అతిథి ఆహ్వానించారు. డ్రిల్ విన్యాసాలతో సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.రఘురామమూర్తి ప్రసంగిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలలోనూ దత్తత గ్రామాల్లోను, పట్టణంలోను వివిధ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందన్నారు. గ్రామాలు ప్లాస్టిక్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్లాస్టిక్ రహిత గ్రామాలు తయారుచేసే జాతీయ పథకంలో మీరంతా భాగస్వాములు అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రత్యేకించి అమ్మాయిల టీం కూడా ఉన్నందుకు రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను గర్వ పడుతున్నానన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాసులు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సిటిఓ కిరణ్ నక్కల, ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి కోదండరాములు, దొడ్డ నాగప్ప, డి.నారాయణ అధ్యాపకులు డా.లక్ష్మీనారాయణ, బాబు, గురుమూర్తి, విజయకుమార్, బాల నరసింహులు, పరిషా, పాలరాజు, వెంకటేష్, గోవర్ధన్ ప్రశాంత, షరీఫ్, చంద్రశేఖర్ నాగమణి, లలిత కు మారి, వనిత తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మీర్జాపురం పంచాయతీలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు అందించాలని అక్కడ ఉన్న ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికమైన ఆహారాన్ని వారికి అందచేయాలన్నారు. అక్కడే ఉన్న ముగ్గురు గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమ తోపాటు కొంత ఆర్థిక సాయం అందజేసి ఎమ్మెల్యే శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గాడిదలకు ఘనంగా పెండ్లి., ఊరంతా ఊరేగింపులి

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మెయిన్ బజార్లో రామాలయం గుడి వద్ద వర్షం కోసం గాడిదలకు పెళ్లి చేశారు. ఈ సందర్భం గా స్థానిక ప్రజలు మాట్లా డుతూ వేసవికాలం ముగి సింది, వర్షాకాలం వచ్చే సింది. నేటికి ఎండలు దంచి కొడుతున్నాయి. కానీ తలుపుల మండలంలో నేటికీ వర్షం జాడే లేదు. ఇది పెద్ద సమస్యగా మారింది. తలుపులమండల ప్రజలు వర్షాల కోసం దీనంగా ఆకాశం వైపు చూస్తున్నారు. మండవ్యాప్తంగా రైతన్నలు, ప్రజలు, మహిళలు బోనాలతో ఊరేగింపు వలసలు, దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎద్దుల రాముడు, ఈశ్వరయ్య, రజక సంఘం అధ్యక్షులు జీవీ రమణ, ఎల్వి రమణ, చాకలి నారాయణ, చాకలి రవి, హరి, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ స్వగ్రామంలో ఇది మన మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక పంచాయతీ పరిధిలోని ఆర్.మరువపల్లి గ్రామ సచివాలయం లో మంగళవారం హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తన స్వగ్రామంలో ఇది మన మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నూరు రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండలంలోని మొరసలపల్లి రైతు సేవా కేంద్రంలో ముదిరెడ్డిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధి కారులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో, నాణ్యమైన అధిక దిగుబడులు, నికర ఆదాయం పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీ పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి క్షుణ్ణంగా తెలిపారు. ఆ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తెలిపారు. పట్టు శాఖ అధికారి చలపతి నాయుడు మాట్లాడుతూ పట్టు శాఖలో నూతనముగా షెడ్లు నిర్మించిన వారికి రూ.3.37 లక్షల వరకు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. వేమ నారాయణ, మాజీ సర్పంచ్, మొరసలపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే జరుపుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాల్ కే సుదర్శన్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవా దృక్పథాన్ని విద్యార్థి దశ నుం డే అలవాటు చేసుకోవాలన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని, కాలుష్య నివారణ కొరకు ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి వాటిని సంరక్షించుకునే బాధ్యత మన అందరి పైన ఉందని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పిఓలు హఫీజ్, శంకర్ నాయక్, శ్రీలేఖ, అధ్యాపకులు మూర్తి శ్రీకళ, సుశీల భాయ్, స్రవంతి, సుధారాణి పాల్గొన్నారు.

తేనెటి విందుకు హాజరైన ఎంపీ

విశాలాంధ్ర - గోరంట్ల : హిందూపురం పార్ల మెంట్ సభ్యులు బికే పార్థసారథి గోరంట్ల మండల పర్యటనలో భాగంగా మల్లాపల్లి గ్రామ పంచాయతీ కొత్తపల్లి గ్రామం లో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనెటీ విందులో హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి హాజరయ్యారు. మండల టీడీపీ, జనసేనా, బీజేపీల నాయకులు భారీగా తరలివచ్చారు. అనంతరం ఎంపీ బికె పార్థసారథి కార్యకర్తలతో మండలసమస్యలపై చర్చించారు. మాజీ ఎంపీపీ నిమ్మల యవశేఖర్, అస్వర్థ రెడ్డి, కమలాకర్, బేల్లాల చెరువు చంద్ర, నీలకంఠారెడ్డి, వారితో పాటు స్థానిక నాయకులు ఫిరోజ్ భాషా ,వి శ్రీధర్, రామాంజనేయరెడ్డి, గంగిరెడ్డి, అంగడి, గంగిరెడ్డి, నాగేంద్రలు పాల్గొన్నారు.

సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం

విశాలాంధ్ర-అనంతపురం: జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మా ణిక్య రావు వైద్య విద్యార్థులతో కలిసి చీపుర్లు చేతపట్టి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు, కెమికల్స్‌తో అద్దాలను శుభ్రపరిచారు. పండ్ల మొక్కలను కూడా సహా అధ్యాపకులు విద్యా ర్థులు కలిసి నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా, సమాజానికి సేవ చేయడం ద్వారా, విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునే అవ కాశం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, పేథాలజీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శివ శంకర్ నాయక్, సైకియాట్రి ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ వైద్యనాథ్, ఇతర డాక్టర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శ్రావణి, డాక్టర్ చైతన్య, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వరదరాజులు, డాక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయ సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు

విశాలాంధ్ర-ఓడీసీ రూరల్: రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్ళకుంట్లపల్లి బాబాసాహెబ్ పల్లి, గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ గ్రామాల్లోని రైతులు రామస్వామి రెడ్డి,రంగారెడ్డి, సాగు చేసిన వేరుశెనగ పంటలను పరిశీలించారు, అధిక దిగుబడులు రావడానికి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్, పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరయ్య, విఏఏ శ్రావణి, లతా బాయ్, అంజి నాయక్, ఎంపీఈవో సరస్వతి, టిడిపి నాయకులు, జరిపిటి అంజనప్ప, నిజం, షబ్బీర్, నాగరాజు, సుధాకర్ రెడ్డి,కంచి సురేష్, అంజనప్ప షాను, బాష, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్య క్రమంలో భాగంగా మంగళవారం ఉరవకొండ మండలం షేక్షాన్ పల్లి, లత్తవరం గ్రామాల్లో అధికారులు పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. డిఆర్‌సి ఏడిఏ శైలజ, ఏపీఎంఐపి ఫిరోజ్ ఖాన్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య పశుసంవర్ధక డాక్టర్ శ్రీవిద్య ఈ కార్యక్రమాలలో పాల్గొని రైతులతో మాట్లా డారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులు చైతన్యం కావాల న్నారు. ప్రస్తుత వేరుశనగ పొలాలలో జింక్ సల్ఫేట్‌ను, జిప్సంను చల్లుకుంటే అధిక దిగు బడిని సాధించవచ్చని తెలిపారు రైతులు నూతన సాంకేతిక పద్ధతులను రైతు సేవా కేంద్రంలో సంప్రదించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధి కారి శుభకర్ టీడీపీ ఉరవకొండ మండల కన్వీనర్ ఎన్.విజయభాస్కర్, ఎన్.చలపతి, జి.నరేష్, కొమ్మే కేశన్న, రైతు సేవా కేంద్ర సిబ్బంది చిక్కన్న గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: కేంద్రీయ విశ్వ విద్యాలయం దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛతాహీ సేవా ప్రచారం 2024లో భాగంగా రెండు హాస్టళ్లలో సమగ్ర పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించింది. ఈ కార్యక్రమం పర్యావరణ అవగా హనను పెంపొందించడం, విద్యార్థులలో బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడం మరియు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన క్యాంపస్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ఏ కోరి విద్యార్థులను అభినందించారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో పొగాకు పదార్థాల వాడకంపై నిషేధ కార్యక్రమాలని జిల్లా పొగాకు నియంత్రణా అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిని పొగాకు పదార్థాల సేవన రహితంగా మార్చాలని వైద్య ఆరోగ్య అధికారులు తెలిపారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని 4వ పట్టణ పోలీస్ స్టేషన్ అనంతపురము సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంత జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని వారు అన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ నియోజకవర్గం చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, వజ్ర కరూర్ సర్పంచ్ మోనాలిసా అన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో అర్హులైన రైతులకు ఉలవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది కళ్యాణి, టిడిపి మైనారిటీ మండల నాయకులు వలి,మన్యం రామాంజనేయులు, రాధ, రైతులు వరమేష్, ఓబీ రెడ్డి, రామచంద్ర రామాంజనేయులు, పుల్లమ్మ పాల్గొన్నారు.

పెన్నహొబిలం ఆలయ ఈవోగా రమేష్ బాబు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారిగా రమేష్ బాబు బదిలీపై వచ్చారు. రమేష్ బాబు విడపనకల్లు మం డలం ఉండబండ వీరభద్ర స్వామి దేవాల యం అధికారిగా పనిచేస్తూ బదిలీపై పెన్న హొబిలం ఆలయానికి వచ్చారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న విజయ్ కుమార్ ఉండ బండ వీరభద్ర స్వామి దేవాలయం ఈవోగా బదిలీపై వెళ్లారు. గతంలోను అనేక సంవత్సరాలు రమేష్ బాబు పెన్నోబిలం ఆలయ కార్యనిర్వహణ అధికారిగా పనిచేశారు.

పంట పొలాలలోఎరువుల వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దపప్పూరు మండలంలోని పెద్దపప్పూరు, సోమనపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యానవనాధికారి ఎస్.ఉమాదేవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, పంట పొలాలలో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతివారం మంగళ, బుధవారంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వ్యవసాయశాఖ పథకాలు తప్పకుండా ప్రతి రైతు పొందాలంటే ఈ పంట, ఈ పంట ఈకేవైసీ చేయించు కోవాలన్నారు. ఉధ్యానవనాధికారి ఉమాదేవి మాట్లాడుతూ ఏరియా ఎక్స్పాన్షన్, ఈ పంట, ఈ పంట ఈకేవైసీ తప్పక ప్రతి రైతు చేవించుకోవాలన్నారు. పండ్ల పూల తోటల గూర్చి రైతులకు వివరించారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చింది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చేది టిడిపి ప్రభుత్వమేనని టిడిపి క్లస్టర్ ఇంచార్జి రాగేమురళి అన్నారు. కార్యక్రమంలో డీసీ బాబు, జె.అనిల్ చౌదరి, ఇ.ప్రవీణ్ గౌడ్, వి.లక్ష్మీపతి, జయరాములు, సూర్య ప్రకాష్, సచివాలయం సిబ్బంది దుర్గాప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్, మహిళా పోలీస్ స్వర్ణలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ క్లింటన్ పాల్గొన్నారు.

ఉరవకొండలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో మంగళవారం సచివాలయం ఒకటి పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రమణ కుమార్ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు రామాంజనేయులు వందరోజుల టిడిపి పరిపాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సుంకన్న, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, టిడిపి నాయకులు తో పాటు గ్రామ పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు..

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని సచివాలయ-5 పరిధిలోని 10వ వార్డులోని శ్రీరాములయ్య కాలనీ, బిటి ఆర్ కాలనీ, మారుతి నగర్ తదితర కాలనీల నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5 కోట్లకు పైగా నిధులు, ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంత్రి సవితమ్మ మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు జప్రల్లా ఖాన్,కురుబ రామాంజనేయులు, అస్లాం, సలీం,పులుగూర శ్రీనివాసులు,కురబ నంజుండ, బోయ నంజుండ, నరేంద్ర,లక్ష్మి దేవమ్మ,శ్రీకాంత్, కుమారమ్మ, చెంద్రాయుడు సోము జనసేన శ్రీదేవి, బోయగోపి, బర్కత్, చంద్రకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- పెనుకొండ : మండల పరిధిలోని తిమ్మాపురం ఎంపీపీ పాఠశాల నందు పర్యావరణం కమిటీ ఆధ్వర్యంలో ప్రధానోపా ధ్యాయులు రమేష్ అధ్యక్షతన ప్లాస్టిక్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా హరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం పర్యావరణంకు, భూమికి, నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ కవర్లును ఒకసారి వాడి పార వేస్తుంటామన్నారు. టీచర్ లక్ష్మి భాయి మాట్లాడుతూ పర్యావరణం పట్ల అందరికి మక్కువ ఉండాలని, పర్యావరణం సమతుల్యతను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలసిన భాద్యత ప్రజలందరిపైన ఉందని చెప్పారు. విద్యార్థలకు, వారి తల్లులకు గుడ్డ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న లక్కసముద్రం ఓబులరేడ్డిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుందిరా కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఇందులో వ్యవసాయశాఖ, హార్టికల్చర్, డ్రిప్, సెరికల్చర్, వేటనరీ డిపార్ట్మెంట్‌లో పాటించవలసిన మెలకువలు మరియు పథకాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసా యాధికారి షాదాబ్, వెటర్నరీ డాక్టర్ నారాయణస్వామి నాయక్, లక్క సముద్రం సర్పంచ్ రెడ్డెం తోలిసెమ్మ, ఓబుల్ రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ జయరాం, దివాన్ వలి, భార్గవ , రైతులు మరియు రైతు సేవ కేంద్రం అధికారులు నిఖిల్, చందన పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలకు సెమిస్టర్-2పాఠ్య పుస్తకాల ను మంగళ వారం ఎంఈఓ శ్రీధర్ పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి దగ్గర పాఠ్య పుస్తకాలు తప్పనిసరిగా ఉండాలని ఏ పాఠ శాలకైనా సరిపడినంత సరఫరా చేయకపోతే లేదా పాఠ్య పుస్తకాల విష యమై ఏవైనా సమస్యలు ఉంటే మండల విద్యాధికారికి తెలపా లన్నారు. విద్యార్థి వద్ద పాఠ్యపుస్తకం లేనియెడల పూర్తి బాధ్యత ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వహించాల్సి ఉంటుందన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం సానివారిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోపొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఆదినారాయణయాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లక్ష్మీ నరసిం హులు రైతులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అందించే పథకాలు నూతన వ్యవసాయ పద్ధతులు ఆంధ్ర పథకంలో భాగంగా వ్యవసాయ అభివృద్ధి రెట్టింపు చేయడానికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. 80శాతం రైతుల ఉలవ,పెసర విత్తన పంపిణీ, అన్నదాత సుఖీభవ, ఉచిత పంటల బీమా, డిజిటల్ అగ్రికల్చర్ మొదలగు పథకాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎంపీటీసీ, సర్పంచు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ అనంతపురం నందు మీకు తెలుసా రిడ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఐఈసి కాంపెయిన్‌ను హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వి.భాస్కర్, దిశా, రిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ నరేష్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, వారి సిబ్బంది శకుంతల, షేక్షావలి, అలివేలు, శంషాద్, విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.